తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
30 నవంబర్ 2025

పేజీలు : 08




## ముసాయిదా విత్తన బిల్లు-2025పై అభిప్రాయాల సేకరణ

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 29 (జనం సాక్షి)** :భారత ప్రభుత్వం నూతనంగా ప్రతిపాదించిన విత్తన చట్టం, 2025 ముసాయిదా మీద భాగస్వాములందరి అభిప్రాయ సేకరణ కారక్రమాన్ని ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ సూచన మేరకు జిల్లా వ్యవసాయ అధికారి రవిందర్ సింగ్ ఆధ్వర్యంలో రైతు వేదిక, భీమారం నందు నిర్వహించడం జరిగింది.వ్యవసాయ అధికారులతో పాటు రైతు ప్రతినిధులు, విత్తన డీలర్లు, కంపెనీలు, విత్తన ఉత్పత్తిదారులతో ముసాయిదా విత్తన బిల్లులోని అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. ముసాయిదా బిల్లులో పొందుపర్చిన నాసిరకం విత్తనాల కారణంగా పంట ఉత్పత్తి, విక్రయ దశలో రైతులకు నష్టం కలిగితే నిర్ణీత కాల పరిమితితో రైతులకు చట్టబద్ధంగా నష్ట పరిషారం అందించేలా నిబంధనలపై చర్చించారు. విత్తన ఉత్పత్తి కార్యకలాపాలకు సంబంధించి స్పష్టమైన, సమర్ధవంతమైన నియంత్రణ వ్యవస్థను బిల్లులో చేర్చడం, పత్తి, వరి, పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, కూరగాయలు తదితర విత్తనాల ఉత్పత్తి, విక్రయ ధరల నియంత్రణ కోసం నిబంధనలు, విత్తన విక్రయదారుల లైసెన్సింగ్ వ్యవస్థ, మార్గదర్శకాలు, సీడ్ టెస్టింగ్, విత్తనాల దిగుమతి, విత్తన ప్రాసెసింగ్ యూనిట్ల నియంత్రణలో ఉన్న లోపాల సవరణ తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ముసాయిదా విత్తన బిల్లుపై సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని డిఎఓ తెలిపారు.

## వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి
- వరంగల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన మంత్రి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 29 ( జనంసాక్షి):** హైదరాబాద్ తర్వాత అతి పెద్ద రెండవ నగర మైన వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం నగరం లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మంత్రి వందేభారత్ రైలు లో హైదరాబాద్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొని ఆధునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వార్త మెయిన్ 3లో



## తరగతి గదే ప్రయోగశాల కావాలి

- ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి
- ఘనంగా ముగిసిన వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్
- ఇన్ స్పైర్ ప్రాజెక్టుల నుండి16 మంది , ఆర్బీవిపీ ఎగ్జిబిట్ నుంచి 14 మంది రాష్ట్ర స్థాయికి ఎంపిక



వార్త మెయిన్ 7లో

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శన

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 29 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడతలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.శివకుమార్ నాయుడు శనివారం సందర్శించారు.ఎల్కతుర్తి క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్కతుర్తి, ఆరెపల్లి, బావుపేట గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తుండగా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఏర్పాట్లను, హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల సామగ్రిని పరిశీలించారు. భీమదేవరపల్లి మండలంలో ములుకనూరు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ములుకనూరు, కొత్తపల్లి, సాయి నగర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాల నామినేషన్ల ప్రక్రియ, భీమదేవరపల్లి క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో భీమదేవరపల్లి, విశ్వనాథ కాలనీ, కొప్పూరు గ్రామాల సర్పంచ్ వార్డు స్థానాల నామినేషన్ల ప్రక్రియను, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భీమదేవరపల్లి లోని ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల సామగ్రిని పరిశీలించారు. మొదటి రెండు రోజుల పాటు వచ్చిన నామినేషన్ల వివరాలను ఎంపీడీవోలను జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు విజయ్ కుమార్, వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సాయి సుప్రియ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- మహిళ కడుపు నుంచి 12 కిలోల కణితి తొలగింపు.

**భైంసా నవంబర్ 29 (జనం సాక్షి)** : భైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతమైంది. ఓ మహిళ కడుపులో పెరిగిన 12 కిలోల భారీ కణితిని వైద్యులు శుక్రవారం శస్త్రచికిత్స ద్వారా తొలగించారు. ఓవైసీ నగరానికి చెందిన ఆ మహిళ గత కొన్నేళ్లుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ డాక్టర్ రజనీకాంత్ తోటవార్‌ను సంప్రదించారు. పరిశీలనలో గర్భాశయానికి ఆనుకుని ఉన్న భారీ కణితి బయటపడింది. శస్త్రచికిత్స నిపుణులు రజనీకాంత్ తోటవార్, అపూర్వ గైనకాలజిస్టుల బృందం కలిసి రెండు గంటలపాటు ఆపరేషన్ నిర్వహించి కణితిని విజయవంతంగా తొలగించారు. భైంసా ప్రాంతంలో ఇటువంటి భారీ కణితిని తొలగించడం మొదటిసారి అని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. ఎన్నో ఏళ్లుగా బాధపడుతున్న మహిళకు శస్త్రచికిత్స జరగడంతో కుటుంబ సభ్యులు వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, నవంబర్29,(జనంసాక్షి) కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మిగతా 9లో..

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**పరకాల, నవంబర్ 29 (జనం సాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సంగెం మండలం పల్లారి గూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో మమేకమై, అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికి నచ్చుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో పోడేటి రాజు, జన్ను సురేష్, జక్కుల హరీష్, మధు, శంకర్, ప్రవీణ్ ప్రశాంత్ ,తరుణ్ ,సతీష్ ,రాజు ,మురళి, శ్రీకాంత్ తదితరులు చేరారు.

## తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు దీక్షా దివస్
### చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నవంబర్ 29 (జనం సాక్షి):** దీక్షా దివస్ సందర్భంగా హన్మకొండ లోని కాళోజీ సెంటర్లో జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పర కాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు కాసేపు మౌనం వహించి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాళోజీ నారాయణ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే పోరు రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 16 ఏళ్ల క్రితం ఉద్యమ నేత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష దిగిన రోజు నేటి ఈ దీక్షా దివస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
### నిర్మల్ రూరల్ సీఐయం. కృష్ణ



సారంగాపూర్, నవంబర్ 29, (జనం సాక్షి) స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శనివారం స్వర్ణ గ్రామంలోని రైతు వేదిక లో ఎన్నికల నియమావళిపై సమావేశం ఏర్పాటు చేశారు. నిర్మల్ రూరల్ యం, కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సమావేశం మాట్లాడుతూ, రేపటి నుండి రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది నిబంధనల ప్రకారం అభ్యర్థి తో పాటు ఇద్దరు బలపరిచే వారికి మాత్రమే నామినేషన్ సెంటర్ లోపలకి అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోబపెడుతూ మద్యం, డబ్బు పంచినట్లయితే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరినారు. ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని తెల్పినారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ పెద్దలతో పాటు వివిధ తండాల పెద్దలు, స్వర్ణ పంచాయతీ సెక్రటరీ ప్రేమలత మరియు కానిస్టేబుల్స్ ఆకాష్, రవి, మాధవ్ పాల్గొన్నారు.

# బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నవంబర్ 29 (జనం సాక్షి):** బిసిలను కాంగ్రెస్ మోసం చేసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. శనివారంసంగెం మండ లం పల్లారుగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీ తరఫున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందనీ, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా 420 హామీలుగా మారిపోయాయన్నారు. దొంగ హామీలతో ప్రజలను దారితప్పించిన కాంగ్రెస్ పాలనలో బీసీలకు న్యాయం జరుగలేదు అని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కేవలం 17% రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వం మాట తప్పిందని ధర్మారెడ్డి మండిపడ్డారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలందరూ ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బోగస్ హామీలను ప్రజలకు తెలియజేసి, మోసపూరిత రాజకీయాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో గుగులోతు సమ్ములు, సరోజనలతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో ప్రారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి




**రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు కె.శివకుమార్ నాయుడు**
**ముల్కనూరులో నామినేషన్ల ప్రక్రియపై పరిశీలించిన అధికారులు**

**భీమదేవరపల్లి నవంబర్ 29 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు కె.శివకు మార్ నాయుడు శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి, ప్రతి దశను వివరంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ విధానం పత్రాల పరీక్ష అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలు భద్రతా చర్యలపై అక్కడున్న అధికారులనుంచి వివరాలు తెలుసుకు న్నారు. నిబంధనలకు లోబడి ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా పరిశీలకుడితో పాటు తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వీరేశం, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ తదితర అధికారులు ఉన్నారు. నామినేషన్‌ల స్వీకరణ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు పరిశీలకుడికి వివరించారు .గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు క్రమశిక్షణ జాగ్రత్తతో పనిచేయాలని పరిశీలకుడు మరోసారి సూచించారు .ముల్కనూరులో శాంతియుతంగా చట్టపరంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు

**నెరడిగొండ నవంబర్29(జనంసాక్షి):** గ్రామ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నామని నాగమల్యాల్ గ్రామస్తులు గ్రామ పటేళ్లు తాజా మాజీ సర్పంచ్ లు పేర్కొన్నారు. శనివారం రోజున మండలంలోని నాగమల్యాల్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకులు చేరారు. చేరిన వారు మాట్లాడుతూ అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలోచేరుతున్నామని, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని అధికార పార్టీతో కలిసి మా ఊరును అభివృద్ధి పథంలో నడిపించుకుంటాం అని అన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ గమాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. నాగమల్యాల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు భీముడు నారాయణ గ్రామపటేళ్లు గంగారాం తోట గంగాధర్ గంగారాం యువ నాయకులు మహేందర్ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు పోతారెడ్డి కుంటాల మాజీ సర్పంచ్ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి బానోత్ వసంత్ జాదవ్ కపిల్ దేవ్ ఆడే రమేష్ వసంతరావు ఎండి సద్దాం మౌలానా గజ్జల అశోక్ నాయకులు గ్రామస్తులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కరాటేపోటీలలో కివి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థులకు బంగారు , వెండి పతకాలు




**వరంగల్ ఈస్ట్, నవంబర్ 29 (జనం సాక్షి** ఈ నెల అమర్చంద్ కళ్యాణ మండపం, పెద్దపల్లి లో బి. యమ్. ఆర్ కరాటే , సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ, తెలంగాణ, పెద్దపల్లి బ్రాంచ్ వారు 4వ రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్–2025 పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు గాను 15 జిల్లాల నుండి 500 హాజరు అయినారు. ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ విద్యార్థిని విద్యార్థులకు కటాన్ , కుమిటి విభాగాలలో బంగారు వెండి పథకాలు సాదించడం జరిగినది. వీరిలో 1. జే. లలిత్, 2.యస్. సాత్విక్, 3.యం.డి. సోనమ్, 4.యస్. వరుణ్5 .ఇ.హిమతెజశ్రీ –బంగారు పథకాలు6.యమ్. యోజిత్ 7.ఏ. ఇసాకు, 8.ఆర్. దీక్షిత, –వెండి పథకాలు సాదించినారు. వీరిని కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, లు కోచ్ లు బండారి సంతోష్, యూ, రణదీప్, జి. వైష్ణవి లు అబినందిచారు. ఈ వివరాలను కివి పబ్లిక్ హైస్కూల్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి తెలియజేసారు.

# చెన్నారావుపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్ష దివాస్



కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**చెన్నారావుపేట, నవంబర్ 29(జనం సాక్షి):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు శనివారం దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.దీక్షా దివాస్ ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న మాట్లాడారు.దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజని గల్లీ గల్లీని కదిలించి ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో.. అంటూ 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని అన్నారు .తెలంగాణ గతిని మార్చిన దీక్ష దివాస్ నేటితో 16 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ కేసీఆర్ అద్భుత పోరాట స్పూర్తిని స్మరించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, జున్నుతుల మహేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు అనుముల కుమార స్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్. మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, బానోత్ గణేష్, మాదారపు శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్ కుమార్, మాజీ సర్పంచులు కుండె మల్లయ్య, హంస విజయరా మరాజు, మండల నాయకులు ములుక సాంబయ్య కవి, గట్ల రాంబాబు, కృష్ణయ్య, . గ్రామ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, మెడబోయిన కుమారస్వామి, మూడు రమేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్, గొడిశాల సురేందర్, గుజ్జుల బాబురావు, మహ్మద్ బాషా, ధోని మనమ్మ, యూత్ నాయకులు దాసరి రామ్ పటేల్, మురహరి వంశీ. పాలకుర్తి వెంకన్న, సూరయ్య, వీరస్వామి, చిరంజీవి, మాదారపు నరసయ్య, మంద చిన్ను, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట, నవంబర్ 29(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ స్థాయి సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఒక్కతాటి పై నిలబడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులను గౌరవ శాసనసభ్యులు ఖరారు చేస్తారని అదే విధంగా డిసెంబర్ 5 న సీఎం రేవంత్ రెడ్డి నర్సంపేటకు వస్తున్నారని సీఎం పర్యటనను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


# మండలంలో నామినేషన్లకు 14 క్లస్టర్ సెంటర్లు సిద్ధం



**నెక్కొండ, నవంబర్ 29 (జనం సాక్షి)** నెక్కొండ మండలం కేంద్ర వరంగల్లోకేంద్ర వరంగల్లి 39 గ్రామపంచాయతీలకు 14 క్లస్టర్ల ఆధారంగా వార్డు, సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు ఏర్పాటు సిద్ధం చేసిన అధికారులు.వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల కోసం ఏర్పాటు చేసిన 14 క్లస్టర్ సెంటర్ల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 39 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు సంబంధిత క్లస్టర్ సెంటర్ల వద్ద స్వీకరించబడనున్నాయి. ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఎంపీడీవో యసం లావణ్య తెలిపారు.క్లస్టర్ వారీగా గ్రామాలు – వార్డు సంఖ్యలు:అలంకానిపేట్ క్లస్టర్అలంకానిపేట - 10 వార్డులుబొల్లికొండ - 10 వార్డులురెడ్డియానాయక్ తండా - 8 వార్డులు అమీన్‌పేట్ క్లస్టర్అమీన్‌పేట్ -8 వార్డులు పనికర -8 వార్డులురామన్నకుంట తండా– 8 వార్డులుటేకులకుంట తండా - 8 వార్డులు అప్పలరావుపేట క్లస్టర్అప్పలరావుపేట - 10 వార్డులుతోపనపల్లి - 10 వార్డులువెంకటాపురం - 10 వార్డులు బంజారపల్లి క్లస్టర్బంజారపల్లి - 8 వార్డులులవుడియా వాగ్యనాయక్ తండా - 8 వార్డులుచంద్రుగొండ క్లస్టర్చంద్రుగొండ - 10 వార్డులుగొల్లపల్లి - 10 వార్డులుమూడుతండా - 8 వార్డులుదీక్షకుంట క్లస్టర్దీక్షకుంట - 10 వార్డులుదేవుని తండా - 8 వార్డులుసీతారాంపురం - 6 వార్డులుముదిగొండ క్లస్టర్హరిచంద్ తండా - 8 వార్డులు ముదిగొండ -8 వార్డులుగుండ్లపల్లి క్లస్టర్గుండ్లపల్లి - 10 వార్డులుకసాన తండా - 8 వార్డులుమడిపల్లి - 8 వార్డులు నాగారం క్లస్టర్నాగారం– 10 వార్డులునక్కలగుట్ట తండా - 8 వార్డులు, కాగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ క్లస్టర్లు నెక్కొండ 14 వార్డులు నెక్కొండ తండా ఆరువార్డులు పత్తిపాక 8 వార్డులు, పెద్ద కొరుపోలు క్లస్టర్లో పెద్ద కొరుపోలు 10 వార్డులు, వెంకట తండా 8 వార్డులు, రెడ్లవాడ క్లస్టర్లు అజ్మీర మంగ్య తండ 8 వార్డులు, గొల్లకొండ ఎనిమిది వార్డులు, రెడ్లవాడ 10 వార్డులు, సాయి రెడ్డి పల్లి క్లస్టర్లో మహబూబ్ నాయక్ తండ 8 వార్డులు, పిట్ట కాలు బోడు తండా ఎనిమిది వార్డులు, సాయి రెడ్డిపల్లి ఎనిమిది వార్డులు, సూరిపల్లి క్లస్టర్ లో చెరువు ముందరి తండా ఎనిమిది వార్డులు, చిన్న కొరుపోలు 8 వార్డులు, సూరిపల్లి 10 వార్డులు. ఎంపీడీవో యసం లావణ్య మాట్లాడుతూ కేటాయించిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వెయ్యాలని ప్రజల సౌకర్యార్థం క్లస్టర్లుగా నామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. కేటాయించిన క్లస్టర్ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు వార్డు నెంబర్లుగా పోటీ చేసేవారు నామినేషన్ వేయాలని ఆమె అన్నారు.

# రామ్ సింగ్ తండా గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం

**సారంగాపూర్,నవంబర్29(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో రాంసింగ్ తాండ గ్రామపంచాయతీ లో ఏకగ్రీవంగా రాథోడ్ రజిత గవాస్కర్ నాయక్ దంపతులను సర్పంచ్ , రాథోడ్ ఉమేష్ ని ఉప సర్పంచ్ గా గ్రామస్తులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామస్తుల ఇచ్చిన హామీలను కచ్చితంగా గ్రామ అభివృద్ధి పనులకి తోడ్పడతానని తెలిపారు.



# కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



భద్రకాళి ఆలయం వెయ్యి స్తంభాల ఆలయాలలో ప్రత్యేక పూజలు
కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 29 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను శనివారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బిజయ్ కుమార్ రత్ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ ఆర్‌వీఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయిప్రసాద్‌బీ దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ ల తో కలిసి. రైల్వే తయారీ యూనిట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోందని అన్నారు. 2023లో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందని ఆయన తెలియజేశారు. మెయిన్ షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మిన్ బ్లాక్, రెస్ట్ హౌస్, క్యాంటీన్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్స్, బౌండరీ వాల్, ఆర్‌యుబి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ మరియు క్యాంటీన్‌లను ఆర్ఎంయులో నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా, 1 మెగావాట్ల పైకప్పు సోలార్ ప్లాంట్, సహజ పగటిపూట లైటింగ్ మరియు సహజ వెంటిలేషన్, ఎల్ఇడి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, వర్షపు నీటి సేకరణ మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 75% పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోబల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్ లు గుజ్జుల వసంత చాడ స్వాతి డి ఆర్ ఓ విజయలక్ష్మి, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యానారాయణ, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, ఆర్కియాలజీ బిజెపి సీనియర్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామస్తులు



కడెం: నవంబర్ 29(జనం సాక్షి) కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో గ్రామ రైతుల ఆధ్వర్యంలో పిఏసిఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలోని రైతులు పండించిన తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కే రాజేశ్వర్, రత్నాల రాజేశ్వర్, ఎస్.కె హైమద్, ముంజ ప్రసాద్, ఎట్టం ఎర్రన్న, నెరెళ్ల రవి, సంఘం గంగారెడ్డి, చాంద్,ఓజన్న, శేఖర్, నరేష్, లక్ష్మణ్, శీను, ముత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ కన్వీనర్ గా ఎనగందుల నారాయణ



**ఖానాపూర్ రూరల్ 29 నవంబర్ (జనం సాక్షి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కి బాత్ కార్యక్రమ కన్వీనర్ గా ఖానాపూర్ కి చెందిన బీజేపీ నాయకుడు ఎనగందుల నారాయణ ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ నియమించారు.ఈ సందర్భంగా ఎనగందుల నారాయణ మాట్లాడుతూ నా పై నమ్మకంతో బాధ్యత ఇచ్చిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

### అభ్యర్థి వెంట ఇద్దరు బలపరిచే వ్యక్తులు మాత్రమే రావాలి

### తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ రాజు, ఎంపీడీవో మూడు రాజు



**ములుగు/వెంకటాపూర్,నవంబర్29 జనం సాక్షి):**గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు,ఎస్ఐ చల్ల రాజు, ఎంపీడీవో మూడు రాజు లు సూచించారు. నామినేషన్ దాఖలు పై వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని,ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే,అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు.డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ,నోటరీ కానీ అవసరం లేదని తెలిపారు.అన్ని నిలువు వరుసలను పూరించాలి ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదన్నారు .ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే,సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు.పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.

## ఘనంగా కంఠమహేశ్వరునికి పూజలు



**ఆత్మకూర్, నవంబర్ 29 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో కటాక్షపూర్, మహమ్మద్ గౌస్ పల్లి ఇరు గ్రామాల గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వా మి ఆలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ, మైసమ్మ దేవాలయాలతో పాటు శ్రీ కంఠమహేశ్వర స్వామి పూజలు అట్టహాసంగా నిర్వహించి హెూమం జరిపించారు. ఈ కార్యక్ర మంలో గుడి నిర్మాణ దాత "పుట్ట నాగరాజు దేవిక దంపతులు" గౌడ కుల పెద్దలు పుట్ట బుచ్చయ్య , మచ్చిక రవి,ముంజల మల్లయ్య గౌడ్, శ్రీపతి దేవేందర్ గౌడ్ , గుజ్జెట్టి లెనిన్ గౌడ్ తో పాటు సభ్యులు ముంజల కుమారస్వామిగౌడ్ వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ మచ్చిక సాంబయ్య గౌడ్ బత్తిన మనోజ్ గౌడ్ , సునీల్ గౌడ్ , పుట్ట శ్రీనివాస్ గౌడ్ , మల్లయ్య గౌడ్ మచ్చిక పెద్ద రవి గౌడ్ , నరేశ్ గౌడ్, కృష్ణమూర్తి గౌడ్,పూజారి రాజేష్ గౌడ్, గుజ్జెట్టి సదయ్యా గౌడ్, కోలా కోటి గౌడ్, గుజ్జెట్టి పెద్ద రాజు గౌడ్, చిన్న రాజు గౌడ్, బిక్షపతి గౌడ్, మచ్చిక చక్రపాణి గౌడ్, పెరుమాళ్ళమౌగిళి గౌడ్, బత్తిన యాదగిరి గౌడ్, శ్రీపతి రమేశ్ గౌడ్ మచ్చిక బాబు గౌడ్ , సురేష్ గౌడ్ , యుగంధర్ గౌడ్, మేడిపల్లి బిక్షపతి గౌడ్, గాజర్ల ఐలయ్య గౌడ్, ముంజాల లింగన్న గౌడ్ గుర్రపు బిక్షపతి గౌడ్ పూజారి రాజన్న గౌడ్, సుమన్ గౌడ్ , దామోదర్ గౌడ్ శ్రీపతి రాజు గౌడ్, పచ్చిబట్ల వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ఉద్యమించండి

### జిల్లా సంక్షేమ అధికారి నీ శివరాణి



**కాటారం నవంబర్ 29( జనం సాక్షి):** కాటారం మండలం కాటారం సెక్టార్ మీటింగ్ లో శివ రాణి ఆధ్వర్యంలో డి హెచ్ డబ్ల్యూ,సఖి, సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన మరియు అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాల్యవివాహాలు, మొబైల్ వాడకం వల్ల కలిగే నష్టాలు, బేటి బచావో- బేటి పడావో ఆడపిల్లల యొక్క విద్య, రక్షణ, లింగ నిర్ధారణ చట్టం,18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో 1098 మరియు టోల్ ఫ్రీ నెంబర్లపై 1930,112 వివరించడం జరిగింది. సఖి కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ గృహహింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, లింగ సమానత్వం, మహిళల సమస్యలు, ఆపద సమయంలో మహిళలు 181 ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివరాణి మేడం, డి హెచ్ డబ్ల్యు జెండర్ స్పెషలిస్ట్ అనూష, సఖి కౌన్సిలర్ మాధవి,అంగన్వాడీ టీచర్స్, మహిళలు పాల్గొనడం జరిగింది.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు



**ములుగు బ్యూరో,నవంబర్29(జనం సాక్షి):**%-గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీ లను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు.రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కర దీపికలో సవివరంగా ఉన్నాయని,వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియ మావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామి నేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యా లయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా ,స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని ,నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని,నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని,పోటీ చేయు జాబితా,గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని,ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

## నిష్పాక్షపాతంగా ఎన్నికల నిర్వహణ




### ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

### మంచిర్యాల డీసీపీ భాస్కర్

**బెల్లంపల్లి, నవంబర్ 29, (జనంసాక్షి)**నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వ హణ, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని మంచి ర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్లో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణపై బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులకు, సిబ్బందికి విధులు, ప్రవర్తన నియామవళిపై అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, చట్ట బద్ధంగా జరగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతగా వ్యవహరిం చాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి ఎన్నికల వ్యవహారంపై సమగ్ర అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది చేయాల్సిన ముఖ్య విధులలో భాగంగా ఎన్నికల కాలంలో ఎన్నికల నియమ నిబంధన లను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంచాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువులపై 24 %ఇ%7 జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా, వృద్ధుల, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లు, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించా లన్నారు. ప్రజలను, ఓటర్లును ప్రలోబాలకు గురిచేసే మద్యం, డబ్బు పంపిణీ, బహుమతుల పంపిణి, చీరలు, వస్తువులు పంపిణి, బెదిరింపులు, దాడులు, గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టాలన్నారు. అన్ని ప్రభుత్వం శాఖలతో సమన్వయంగా పని చేసి, అభ్యర్థులు, ప్రతినిధులు, ఫిర్యాదు దారులతో నిష్పాక్షికంగా వ్యవహరించాలన్నారు. సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

**- పోలీస్ అధికారులు సిబ్బంది చేయకూడని పనులు..**ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగాప్ర వర్తించరాదని, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు, హెచ్చరికలు, సూచనలు చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం చేయరాదన్నారు. అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా ప్రత్యేక అవకాశం కల్పించడం, ఓటర్లను భయపెట్టడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం, ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం, విధులకు హాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం, లోపభూయిష్టంగా పని చేయడం, విధుల్లో ఉన్న సమ యంలో రాజకీయ చర్చలు, వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదని ఆదేశించారు.- ఎన్నికల ప్రవర్తన నియామవళి పోలీస్ సిబ్బంది తెలుసుకోవాల్సిన విషయాలు... చట్టాన్ని అమలు చేసే సంస్థగా పోలీసులు పూర్తిగా నిష్పాక్షికంగా వ్యవహరించాలన్నారు. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలు, మైకింగ్, ఫ్లెక్సీలు, సభలు, అన్ని కార్యక్రమాలు చట్ట పరిధిలో ఉండాలన్నారు. ప్రజా మార్గాల్లో ర్యాలీలకు ట్రాఫిక్ నియంత్రణ, అదే సమయంలో ప్రత్యర్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఆయుధాలు, లైసెన్స్ ఉన్న గన్‌ల కస్టడీకి సంబంధించి నిర్ణీత మార్గదర్శకాలను కఠినంగా పాటించాలన్నారు. మద్యం దుకాణాల సమయాల నియంత్రణ, డ్రై డేస్ అమలులో కఠిన పర్యవేక్షణ, పోలింగ్, కౌంటింగ్ సెంటర్ల వద్ద అనుమతి లేని వ్యక్తులు, వాహనాల ప్రవేశం నిషేధం అన్నారు. ఎగ్జిట్ పోల్, ఓటింగ్ ట్రెండ్‌లపై ఏరకమైన పబ్లిక్ వ్యాఖ్యలు పోలీస్ సిబ్బంది చేయరాదన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏవర్గానికీ ప్రాధాన్యం ఇవ్వకూడదని, చట్టం అందరికీ సమానమే అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సిఐ సీహెచ్ హనోక్, తాండూరు సిఐ దేవయ్య, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ (ప్రతినిధి నవంబర్ 29 )జనం సాక్షి)** :ధాన్యం విక్రయించిన రైతు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, వేలేరు లలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ నిర్వాహకులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎన్ని గన్నీ సంచులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను కలెక్టర్ అడిగారు. కొనుగోలు కేంద్రాలలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కాంటా పూర్తయిన వెంటనే ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆన్నారు.

విద్యార్థులు ఆంగ్ల భాషను మెరుగుపరచుకోవాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్ల భాషను మరింత మెరుగు పర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం వేలేరులోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 6, 7 తరగతులను, ప్రాథమిక పాఠశాలలోని మూడో తరగతి ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఆంగ్ల భాషలో బోధన సాగుతుందా అని, పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిడ్టెన్ టెస్ట్ జరగగా పరీక్షా పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను ఆంగ్ల భాషలోని రైమ్స్, పదాలను గురించి అడిగారు. ఉపాధ్యాయులను ఇంగ్లీష్ ఎన్ రీచ్ మెంట్ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. అక్కడే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల సంఖ్యను, అందిస్తున్న పౌష్టిక ఆహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ వేలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా దరఖాస్తులు, సాధారణ ఫైళ్లు, పిఓటి, భూభారతి దరఖాస్తులు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి తహసిల్దార్ కోమి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంఈఓ చంద్రమౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్



**నెక్కొండ, నవంబర్ 29 (జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రంలోని దీక్ష దివస్ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ కేంద్రం లో కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ తెలంగాణ నలుదిశలను ఏకం చేసిన రోజు తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్దిన రోజు.నవంబర్ 29, 2009.తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజు కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు.కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్దమైన రోజు.తెలంగాణ జైత్రయాత్ర లేదా. కేసీఆర్ శవ యాత్ర.తెలంగాణ వచ్చుడో. కేసీఆర్ సచ్చుడో అనే సంకల్పంతో దీక్ష ప్రారంభించిన రోజు..సాధ్యంఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ముందుకు సాగు దాం. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందాం. అని వారు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, కారింగుల సురేష్ గౌడ్,నాయకులు గాదె భద్రయ్య,కట్కూరి నరేందర్‌యాకయ్య, బక్కి కుమారస్వామి,తోట సాంబయ్య,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,ఈదునూరి వెంకన్న,పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవి విరమణ సహజం : ఎంపీడీవో బద్రు



**మంగపేట, నవంబర్ 29 (జనంసాక్షి)**ప్రభుత్వ ఉద్యోగులకు పదవివిరమణ సహజమాని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ భద్రు నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి దేవా నాగేందర్ గుప్తా పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఎంపీడీవో బద్రు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయు రారోగ్యాలతో వారి కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని కోరుతూ వీరి జీవితంలో పూర్తిస్థాయిలో ఉద్యోగ సేవలను పూర్తి చేసుకోన్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ పాఠశాలలో వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలు



**తొర్రూరు, నవంబర్ 29 (జనం సాక్షి):** పట్టణంలోని వికాస్ పాఠశాలలో శనివారం వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు అనేక రకాల కూరగాయలను మొసలి, వినాయకుడు,పుట్టగొడుగులు,ఎడ్ల బండి, విమానం, పూల మొక్కలు ఎలుక, కుందేలు, ఫ్లవర్ బాస్కెట్ వివిధ రకాల పుష్పాలు వంటి అనేక ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు.ప్రదర్శించిన కూరగాయల యొక్క ప్రాముఖ్యత,వాటిలో ఉండే విటమిన్స్, మినరల్స్ ని చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆరోగ్యకరమైన అంశాల పట్ల అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాలలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి,శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు,వైస్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ లో విజ్ డమ్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**నర్సంపేట నవంబర్ 29 ( జనం సాక్షి)**వరంగల్ జిల్లా హంటర్ రోడ్ లోని తాళ్ల పద్మావతి స్కూల్లో జరుగుచున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లో పాల్గొనడం జరిగినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ . శనివారం తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, సృజనాత్మక శక్తులను వెలికితీయుటకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఎగ్జిబిట్లను, ప్రదర్శించిన విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా కలెక్టర్ సత్య శారద . ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి, డిఈఓ రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ . మరియు ఇతర సైన్స్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్లు రఘుపతి రెడ్డి, శివరాజ్, కుమారస్వామి, రాజు, చాంద్ పాషా, మధు, హారిక, సుకన్య, రమ్య, అరుణ, ఆంజనేయులు. పాల్గొన్నారు.

# టిఎస్ యూటీఎఫ్ కురవి మండల కమిటీ ఎన్నిక



**కురవి, నవంబర్ 29(జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ కురవి మండల 2025-26 సంవత్స రానికి నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రకటించారు. మండల అధ్యక్షులుగా పి మంజుల, ప్రధాన కార్యదర్శిగా ఎం ప్రవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా సి హెచ్ ప్రదీప్, ఏ రమ్య, కోశాధికారిగా ఆర్ సురేష్, కార్యదర్శు లుగా జి బాలరాజు, ఎస్ శైలజ, ఎస్కె అష్మత్ పాషా, టి మల్లయ్య, పి మాధవి, ఎస్కె సలీమ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ గా డి. ఎస్. శ్రీనివాస్ సభ్యులుగా వి భాస్కర్ ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ గా బి బాబు, మహిళ కమిటి కన్వీనర్ గా రీచా, అకాడమిక్ కమిటి కన్వీనర్ గా పి లక్ష్మయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా ఎన్నికైన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మా మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలో ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# మన్కీ బాత్ కన్వీనర్‌గా నారాయణ



**ఖానాపూర్ నవంబర్ 29 (జనం సాక్షి)**ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మన్కీ బాత్ కార్యక్రమ నియోజక వర్గ కేంద్రం కన్వీనర్ గా ఏనుగందుల నారాయణను నియమించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాధ్యత ను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## విజ్ డమ్ ప్రీస్కూల్‌లో సీసన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి



**నర్సంపేట నవంబర్ 29 (జనం సాక్షి)**చిన్నారులు వర్షాకాల విశిష్టతను, జాగ్రత్తలను మనోహరంగా. డైరెక్టర్ జావిద్ సార్. జాహం గిరి. శనివారం వారు మాట్లాడుతూ . వర్షంలో తడిసిన యెడల వచ్చే వ్యాధుల గురించి చిన్నారులకు ఉపాధ్యాయులు వివరించినట్లు వారు పేర్కొన్నారు . వేసవి కాల విశిష్టత గురించి మరి కొంతమంది విద్యార్థులు . తెలిపారుఎండలో తిరగడం వల్ల శరీరం డిహైడ్రేషన్ కు గురై మూర్చపోతారని చిన్నారులు వివరించారు. విద్యార్థులు అకారణంగా ఎండకు బయటికి వెళ్లడం వలన వడదెబ్బ తగులుతుందని ఉపాధ్యాయులు వివరించారు. కావున చిన్నారులు విధిగా మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళు తీసుకోవాలని వారు వివరించారు.చలికాల విశిష్టతను, చలికాలంలో ధరించే దుస్తుల గురించి చిన్నారులు వేషాధారణలో వివరించడం జరిగింది. చలికాలంలో బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా శరీరానికి వ్యాజీలెన్ లేదా కొబ్బరి నూనెను కాళ్ళకు, చేతులకు విధిగా రాయాలని తద్వారా శరీరం ప్రకాశవంతంగా ఉంటుందని ఉపాధ్యాయులు వివరించారు. ఈ మూడు కాలాల ప్రాముఖ్యతను, ఉండే విధానాన్ని, ధరించే దుస్తులను, తీసుకొనే జాగ్రత్తలను తెలిపారు, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్ లు . అకాడమిక్ ఇంచార్జి హారిక, ఉపాధ్యాయులు దివ్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును -తొర్రూరు సిఐ గణేష్



**తొర్రూరు ,నవంబర్ 29 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రేపటినుండి రెండవ దఫా ఎన్నికలకు నామినేషన్స్ తీసుకోవడం జరుగుతున్న తరుణంలో ఈరోజు తొర్రూరు సిఐ గణేష్, ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో అన్ని నామినేషన్ సెంటర్స్ ను విజిట్ చేసి తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నామినేషన్ సెంటర్స్ వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్న కారణంగా ఎవరూ కూడా నామినేషన్ సెంటర్స్ వద్ద గుమి కూడడం గాని, ర్యాలీలు తీయడం గాని చేయరాదు , నామినేషన్ సెంటర్స్ వద్దకు పోటీ చేయు అభ్యర్థి , అతనిని బలపరిచే ఇద్దరు వ్యక్తులు మాత్రమే రావలసి ఉంటుంది నామినేషన్ సెంటర్ వద్ద 200 మీటర్ల లైను వరకు కూడా ఎటువంటి వాహనాలని నిలపరాదు కావున ప్రజలందరూ సహకరించగలరు.నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు .

## జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



**నర్సంపేట నవంబర్ 29 (జనం సాక్షి)**పాఠశాల అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదు పుస్తకాలను దాటి విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో గీతాంజలి విద్యాసంస్థ ఎప్పుడు ముందంజలో ఉంటుంది. అందులో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన బాల వైజ్ఞానిక ప్రదర్శనలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని కే అభిజ్ఞ వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు అనే అంశంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో అన్ని పాఠశాల విద్యార్థులను దాటుకొని బహుమతి సాధించింది. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు . మాట్లాడుతూ రాయిని కలిగిస్తే వజ్రం కనిపిస్తుంది దానికి సాన పెడితేనే విలువ పెరుగుతుంది అనే విధంగా విద్యార్థుల యొక్క అభిరుచిని గుర్తించి అటువైపు వారిని మళ్లించడమే గురువుల యొక్క లక్ష్యం అని అలాగే ఆ మార్గంలో పయనించిన విద్యార్థులు కష్టాలకు తలొగ్గకుండా పనిచేస్తేనే విజయం కలుగుతుందని వివరించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు ఎన్.రాజేష్ . మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సమాజంలో ఎప్పుడూ అవకాశాలు కనిపిస్తూనే ఉంటాయి. వాటికి ఎదురెళ్లి సాధించగల ప్రతిభ ఉన్న విద్యార్థులు వారి గమ్యాలను చేరుకోవాలని,ఇదేవిధంగా కష్టపడి ఉన్నత శిఖరాలు సాధించాలని తెలియ జేశారు. బహుమతి సాధించిన విద్యార్థినిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి



**తొర్రూరు , నవంబర్ ( జనం సాక్షి ) :** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జిఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు. సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు.కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేవూరి శ్రీనివాస్, ధరావత్ దేవి,చలువాది సత్యనారా యణ,అనుపమ వంశీ ఉమారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన టిప్పర్ మహిళ అక్కడికక్కడే మృతి కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి ):**కంకర లోడ్ తో అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలో ఓ మహిళ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.గుడెప్పాడ్ కు చెందిన గంప సమ్మక్కతన మనవరాలను చూసేందుకు ఈ నెల 26న గుడాడ్ పల్లి గ్రామానికి వచ్చి శనివారం తన ఇంటికి వెళ్లడానికి ఆమె మనవడు సంతోష్ తో టీవీఎస్ ఎక్సెల్ అనే ద్విచక్ర వాహనంపై భూపాలపల్లి వైపు వస్తుండగా కొంపెల్లి వైపు ఎదురుగా వస్తున్న కంకర లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం పైనుండి సమ్మక్క కిందపడగా ఆమె తలపై నుండి లారీ దూసుకెళ్లడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు. లారీ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడంతోనే ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఢీకొట్టడ్డం జరిగిందని, భూపాలపల్లి రూరల్ పరిధిలోని కొంపల్లి గ్రామం సమీపంలో శనివారం చోటుచేసుకున్న ఈ సంఘటనపై మృతురాలు కుమారుడు గంప శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు భూపాలపల్లి నరేష్ కుమార్ తెలిపారు.

## జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్

**ఆత్మకూర్, నవంబర్ 29 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బండి సాంబయ్య శనివారం నాడు జిల్లా అధ్యక్షులను ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని మర్యాదపూర్వక కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి సన్మానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళి దంపతుల ముఖ్య అనుచరుడు శాయంపేట పాత నియోజకవర్గంలోనే సీనియర్ నాయకులు అయినా బండి సాంబయ్య కలవడంతో ప్రస్తుత పరకాల నియోజవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఎక్కువ గెలిపించుకుంటామని జిల్లాలోనే ముందంజలో ఉంటామని ఆయన తెలిపారు.



## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్ రమేష్ బాబును శనివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా చట్టం%-%శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన వంటి అంశాలపై పరస్పర చర్చలు జరిపారు.జిల్లాలో న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ జిల్లా జడ్జికి వివరించారు. జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు, న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు చర్చించారు.

## దాతల సహకారం మరువలేనిది ఈఓ మహేష్



**మంగపేట నవంబర్ 29(జనంసాక్షి)**శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిలో దాతల సహకారం మరువ లేనిదని ఆలయ కార్యనిర్వహణాధికారి రేవెల్లి మహేష్ అన్నారు. శనివారం ఇద్దరు భక్తులు హేమ చలానికి తరలివస్తున్నటువంటి భక్తులకు శుద్ధ జలాన్ని అందించాలనే ఉద్దేశంతో రెండు వాటర్ కూలర్స్ (ఫ్రిడ్జ్) లను ఆలయ సన్నిధిలో ఈవో రెవెల్లి మహేష్ కు అందజేశారు. ఆ వాటర్ కూలర్స్ లను నిత్య అన్నదాన సత్రంలో, మరొకటి విశ్రాంత శాలలో ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రేవెల్లి మహేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ ముక్కామల వెంకటనారాయణ శర్మ అనిపెద్ది రాజీవ్ నాగశర్మ ఆలయ సిబ్బంది సీతారాములు శేషు అజయ్ గణేష్ నవీన్ నాగార్జున్ మహేష్ పుల్లయ్య లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## జెడ్పి సీఈవోగా గోవింద్ చేసిన సేవలు మరువలేనివి : కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,నవంబర్ 29 (జనం సాక్షి)**జెడ్పి సీఈవోగా గోవింద్ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ పొందడం సహజమని తెలిపారు.జెడ్పీ సీఈవో గా ఇస్లావత్ గోవింద్ చేసిన సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.నిత్యం అందుబాటులో ఉంటూ, తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించారని తెలిపారు.జిల్లా ఇంచార్జ్ ఉపాధి కల్పన అధికారిగా ఆయన చేసిన సేవలు మరువలేనివి తెలిపారు.వివిధ శాఖల్లో వివిధ హోదాల్లో మచ్చలేకుండా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు .నూతనంగా ఉద్యోగంలోకి చేరిన ఉద్యోగులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం అవసరైనపుడు ఉద్యోగులకు తన సలహాలు అందివ్వాలని తెలిపారు.పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, జెడ్పీ సీఈవో గోవింద్ పదవీ విరమణ చేయడం అన్ని శాఖల ఉద్యోగులందరికీ లోటు అని అన్నారు.ఉద్యోగ నిర్వహణలో ఎంతో అనుభవం కలిగి ఉండి, ఉద్యోగులందరికీ ఎన్నో విలువైన సలహాలు, సూచనలు అందించారని వివరించారు.అనంతరం జెడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు.సర్వీసులో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్,అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా తన సూచనలు అధికారులకు అందిస్తానని అన్నారు.ఆ తర్వాత జెడ్పీ సీఈవో గోవింద్ దంపతులను జిల్లా కలెక్టర్, అధికారులు,కుటుంబ సభ్యులు పూల మొక్కలను అందించి, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి,సిపిఓ జీవరత్నం,జెడ్పీ సీఈవో కుటుంబ సభ్యులు,అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు బ్యూరో,నవంబర్29(జనం సాక్షి):%** -గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని,ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా,పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-ఎ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171-బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171-సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు.వీటికి సెక్షన్ 171-ఈ మరియు 171-ఎఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు.అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం,అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా,డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు.అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు

**తొర్రూరు, నవంబర్ ( జనం సాక్షి ). :** స్థానిక ఎన్నికల వేళ తొర్రురు మండలంలోని వెలికట్టే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రధాన కార్యదర్శి బంధు రవి,, మాజీ ప్రధాన కార్యదర్శి యకయ్య, మరియు సీనియర్ నాయకులు బంధు రాములు, బందు శ్రీను, సంపత్, జోగయ్య, మహేష్, సాగర్, తదితర బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన చేరిక కార్యక్రమంలో కొత్తగా చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి తమ శ్రేణుల్లోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా లిబంధు రవి, యకయ్య, తదితర నాయకులు మాట్లాడుతూ..లి ప్రజల అభ్యున్నతి, పల్లె సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ చూపుతున్న కట్టుబాటు తమను ఆకట్టుకుందని తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం తమ సేవను కాంగ్రెస్ పార్టీ ద్వారా కొనసాగించనున్నట్లు ప్రకటించారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేయాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో బోగా కమలా కర్, దేశ గాని బిక్షపతి, బందు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలతో నాయకత్వ లక్షణాలు

### డిఈఓ యాదయ్య

**బెల్లంపల్లి, నవంబర్ 29, (జనంసాక్షి)**క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని డిఈఓ యాదయ్య అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని సీఓఈలో పీఎంశ్రీ స్కూల్ జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈపోటీల్లో జిల్లాలోని 25 పీఎంశ్రీ పాఠశాలలోని 500 పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఫుట్బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. పీఎంశ్రీ జిల్లా స్థాయి పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫీస్ ఫుట్బాల్ మొదటి స్థానం, ఎంజేపీ గుడిపేట ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఎంజేపీ లక్షెట్టిపేట వాలీబాల్ మొదటి స్థానం, మోడల్ స్కూల్ మంచిర్యాల రెండవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఎంఈఓ పోచయ్య, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎస్ఓ విజయలక్ష్మి, ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎండీ యాకుబ్, సీఓఈ ప్రిన్సిపాల్ విజయసాగర్, అల్లూరి వామన్, ముచ్చకుర్తి రాజశేఖర్, బండి రవి, ఈగం మారయ్య,, పద్మ, చాంద్ పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షతోనే రాష్ట్రం ఏర్పాటు

### మాజీ మంత్రి దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 29(జనంసాక్షి)** కేసీఆర్ ఆమరణ దీక్షతోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని, దీంతోనే రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం లో పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ముందుంచారని గుర్తుచేశారు. రైతును రాజును చేసేందుకు రైతు బంధు పథకం అమలు చేసి ప్రతి రైతులు ఎకరానికి రూ.5 వేల చొప్పున వారి ఖాతాలో వేశారని అన్నారు. రైతుభీమా పథకాన్ని అమలు చేశారని, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి సాగునీరందించారని, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగు నీరును అందించిన గొప్ప ప్రజా పాలకుడు కేసీఆర్ అని కొనియాడారు. తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి దిశలో తీర్చిదిద్దారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పాలన సాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్, జరుపుల బాలూనాయక్, మాచర్ల ఎల్లయ్య, ముస్కు రాంబాబు. గుగ్గిళ్ళ యాకయ్య. గుగ్గిళ్ళ ఎల్లయ్య. దొంతమల్ల గణేష్. పనికర చేరాలు. మహేందర్ నాయక్. ఎడవెల్లి కృష్ణ. తదితరులు ఉన్నారు.

## ఘనంగా దీక్ష దివస్ వేడుకలు



**పెద్దవంగర నవంబర్ 29(జనం సాక్షి)** మాజీ సీఎం కెసిఆర్ త్యాగం మరువలేనిది బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ..2009 నవంబర్ 29న పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరఫున కేసీఆర్ చేసిన ఆమరాన దీక్ష ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచమణి పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం తెలంగాణ తెచ్చి పెట్టిందన్నారు. పోతే నా ప్రాణం.. వస్తే నా తెలంగాణ..అని మొండి ధైర్యంతో కెసిఆర్ గారు బయలుదేరి ఆనాడు తెలంగాణ కై కొట్లాడి 13 రోజులు అమరానీహార దీక్ష చేసి తెలంగాణ సాధించుకున్నామన్నారు. నేడు మాది తెలంగాణ రాష్ట్రం అని గర్వంగా చెప్పుకుంటున్న ప్రతి తెలంగాణ బిడ్డ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం కేసీఆర్ త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సునీల్ రెడ్డి, రామచంద్రయ్యశర్మ, శ్రీరాం సుధీర్, సంజయ్,వేముల రఘు,అన్నపురం రవి,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

**పాలకుర్తి, నవంబర్ 29(జనంసాక్షి)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని. ఎంపీడీవోవేదవతి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదవతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే ఆధికారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని అన్నారు. మండలంలో 38 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనాథ్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.



## విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**నల్లబెల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):** విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కాకతీయ బ్రిలియంట్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్ మేడవరపు కమలాకర్ రావు అన్నారు. కాకతీయ బ్రిలియంట్ సార్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సాత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైనందున విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా కమలాకర్ రావు మాట్లాడుతూ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్ వరంగల్ వారు నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డులో వినూత్న ఆవిష్కరణతో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పి. రామారావు, జి. రాజిరెడ్డి, ప్రిన్సిపాల్ జి. రందిర్ రెడ్డి, గైడ్ టీచర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి :పాఠశాలకు క్రీడా సామాగ్రి పంపిణి



**కాసిపేట నవంబర్ 29 ( జనం సాక్షి )**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ధర్మారావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సుధాకర్ అన్నారు. ఆటలు శారీరక ధృడత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ విలువలతో కూడిన వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. శనివారం మందమర్రి కి చెందిన స్వర్గీయ బొంకూరి మోహన్ జ్ఞాపకార్థం వారి కుమారులు బొంకూరి అరుణ్ ప్రదీప్, కిరణ్ సందీప్ స్థానిక పాఠశాలకు 8 వేల విలువైన క్రీడా సామాగ్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఏటా పలు పాఠశాలలకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తూ విద్య సేవ చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందరూ వారి సేవా తత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అరుణ్ ప్రదీప్, సంధ్య, శృతి వినయ కుమారి, బాబ్జి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల సమాధుల కై రెండు ఎకరాల స్థలం కేటాయింపు



**రామకృష్ణాపూర్,నవంబర్ 29(జనంసాక్షి):**ఆర్కేపి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు టి ప్రభుదాసు ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి చెన్నూరు శాసనసభ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి క్రైస్తవుల సమాధుల స్థలం కోసం, కమ్యూనిటీ హాల్ కోసం మెమోరాండం ఇవ్వగా స్పందించిన కార్మిక శాఖ మంత్రి మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో మందమరి ఏరియా జనరల్ మేనేజర్ తో మాట్లాడి క్రైస్తవుల సమాధుల కోసం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డంపు యార్డు పక్కన కొద్ది దూరంలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు ఈ విషయమై వివరణ ఇస్తూ మన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ 2 ఎకరాల సింగరేణి స్థలాన్ని క్యాతనపల్లి మున్సిపాలిటీ క్రైస్తవుల సమాధుల కోసం సరెండర్ చేశారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ యొక్క స్థలం చుట్టూ హద్దురాళు ఏర్పాటు చేసి కంచె నిర్మిస్తామని అందులోనే భాగంగా లైటింగ్, నీటి సదుపాయం కల్పిస్తామని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కాబట్టి పనులు ఒకదాని తరువాత మరొకటి చేస్తామని అన్నారు. ఆర్కేపి పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బీమా సామ్యూల్, సెక్రెటరీ టి జాషువా, ట్రెజరర్ రవి రఘుయెల్ మంత్రి ని కలుసుకొని క్రైస్తవ సమాజానికి కావలసిన కొన్ని అవసరాలను అడిగినప్పుడు మా కోరిక మేరకు సమాధుల స్థలమును ఏర్పాటు చేసినందుకు మంత్రి వివేక్ కి,క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్యంపై అవగాహన



**ఖానాపూర్ నవంబర్ 29 (జనం సాక్షి)** మండలంలోని మస్కాపూర్ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఆరోగ్య జాగ్రత్తల పై ప్రభుత్వాసుపత్రి ఐసీటీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ రాంచందర్ వివరించారు. డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిడ్స్ నివారణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే యువత మత్తువైపు పరుగులు తీస్తూ అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎయిడ్స్ నివారణ పై అవగాహనతోపాటు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి రక్తపు నమూనాలు పరీక్షిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీబియూనిట్ వేణుగోపాలకృష్ణ తోపాటు పాఠశాల ంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇన్స్పైర్ ప్రాజెక్ట్ కూల్ ఐడియా టు హెల్ప్ లేబర్ ఎగ్జిబిట్



**చెన్నారావుపేట, నవంబర్ 29(జనం సాక్షి):** మూడు రోజులపాటు వరంగల్ ఉర్సు గుట్ట లోని తాళ్ళ పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాజెక్ట్ కూల్ ఐడియా టు హెల్ప్ లేబర్ అనే ఎగ్జిబిట్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ లు గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు, విద్యార్థి కళ్లెపు సాత్విక్ లను అభినందించారు. సర్టిఫికెట్, మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టును మరింత మెరుగ్గా తీర్చిదిద్ది జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేలా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. 164 ప్రాజెక్టులకు గాను 16 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి .కర్రతో తయారు చేసిన బరువులు మోసే పరికరం మరియు బరువులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తీసుకెళ్లే పరికరం విద్యార్థి సాత్విక్, గైడ్ టీచర్ బాలాజీ రావు సహకారంతో తయారు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, చిన్న నిర్మాణ పనుల్లో, తోటల పనుల్లో ఈ పరికరాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. నిర్మాణ స్థలంలో ఇటుకలు, రాళ్ళు, ఇసుక సంచులు లాంటి బరువులను ఒకేసారి సులభంగా తీసుకెళ్లవచ్చు.చేతులతో మోయడానికి కంటే శ్రమ తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో తయారు చేయవచ్చు. పర్యావరణానికి హాని లేని పదార్థాలతోతయారీ చేయవచ్చు.తేలికగా కదిలించవచ్చు. గ్రామీణ ప్రాంతాలకు చాలా అనుకూలం.మానవ శరీరానికి తగిన రీతిలో బరువు విభజన అవుతుంది.కర్రతో తయారు చేసిన బరువులు మోసే పరికరం ద్వారా గ్రామాల్లో, పర్వత ప్రాంతాల్లో, నిర్మాణ పనుల్లో బరువును వెన్నుపై సమంగా వేసుకొని సులభంగా మోయవచ్చు.నిర్మాణ పనులలోసిమెంటు సంచులు, పెయింట్ బకెట్లు, ఇనుప గొట్టాలు, పైపులుమెట్లు ఉన్న భవనాలలో లేదా మెటీరియల్ లిఫ్ట్ లేని చోట ఈ పరికరంతో బరువును సులభంగా మోసుకెళ్లవచ్చు.వినూత్నంగా పరికరాలు తయారుచేసి రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు ప్రధాన ఉపాధ్యాయురాలు తేజావత్ జయ, ఉపాధ్యాయులు అభినందించారు.

## కోమటి కుంట రోడ్డు పనుల ప్రారంభం



**మల్హర్,నవంబర్29(జనంసాక్షి)** గ్రామ రైతులు గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సిఎస్ ఆర్ నిధుల ద్వారా కోమటికుంట నుండి ఎర్రగుంట వరకు రోడ్డు పనులను ప్రారంభించారు.శనివారం రోజున కోమటికుంట ఆయకట్టు రైతులతో కలిసి ఏఎమ్మార్ ప్రతినిధులు ఎస్ఓ సురేష్ బాబు, ల్యాండ్ ఆక్వేషన్ ఆఫీసర్ రామచంద్రమూర్తి పర్యవేక్షించారు.ఏఎమ్మార్ ఉద్యోగులు, వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం , సిఎస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్, నారమల్ల నరేష్ ,ఇందారపు రజాక్, ఆధ్వర్యంలో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు మేరుగు ఆగయ్య, మేరుగు కిరణ్ కుమార్, మేనం నరేష్ మేనం సురేష్, గండ్ల లింగారావ్, పేరాల అశోక్ రావు ఏఎమ్మార్ కంపెనీకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## అభ్యాస విద్యార్థినికి జిల్లాస్థాయి ద్వితీయ స్థానం

**వరంగల్ ఈస్ట్, నవంబర్ 29 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన లో జూనియర్ విభాగం లో అభ్యాస స్కూల్ ద్వితీయ స్థానం వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ బాలల వైజ్ఞానిక ప్రదర్శన 2025 లో తాళ్ళ పద్మావతి విద్యా సంస్థ ప్రాంగణం లో నిర్వహించిన కార్యక్రమం లో బాలల వైజ్ఞానిక ప్రదర్శన లో ఆల్టర్ నేటివ్ టు ప్లాస్టిక్ అంశంలో హిభ ఇరం విద్యార్థిని పాల్గొని జిల్లా స్థాయి లో ద్వితీయ స్థానంలో నిలిచి అధికారుల ప్రశంశలు పొందారు జిల్లా విద్యాశాఖాధి కారి అధ్యక్షతనలో వారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు గైడ్ టీచర్ గా కేలోతు ప్రియాంక వ్యవహరించారు విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి విజ్ఞానానికి తగినట్లు విద్య అందించాలని ప్రయత్నం చేయడమే అభ్యాస స్కూల్ లక్ష్యమని పాఠశాల డైరెక్టర్ సార్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థిని అభినందిస్తూ అన్నారు గైడ్ టీచర్ ని కూడా అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మండల శిరీష వైస్ ప్రిన్సిపాల్ రేహమత్ మేడం స్కూల్ ఇంచార్జ్ కోల రాము ప్రణయ్ సంతోష్ సార్ గెలుపొందిన విద్యార్థిని అభినందించారు





## నామినేషన్ పోలింగ్ కేంద్రాల పరిశీలన

### జిల్లా ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు

**గూడూరు,నవంబర్ 29(జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా గ్రామ పంచాయతీల ఎన్నికల పరిశీలకులు కె.మధుకర్ బాబు శనివారం గూడూరు మండలంలో పలు నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.నామినేషన్ కేంద్రాల్లో పలు విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో నోడల్ ఆఫీసర్ జినుగు .మరియన్న,ఎంపీవో సత్యనారాయణ,గూడూరు సీఐ ప్రకాష్మం రావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్,సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్ల పరిశీలన



**కాసిపేట నవంబర్ 29 (జనం సాక్షి )** కాసిపేట మండలంలో శనివారం డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ బెల్లంపల్లి గారు కాసిపేట మండలంలోని ముత్యంపల్లి మరియు కాసిపేట గ్రా మ పంచాయాతిలలో స్టేజ్ -1 నామినేషన్ ప్రక్రియకు సంబం ధించి న ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది .తదుపరి గ్రామపంచాయతీ ఎన్నికల విషయమై కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ కాసిపేట గ్రామ పంచాయతి కేంద్రా లను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. వీరి వెంట ఎస్.కె సఫ్థర్ అలీ మండల పంచాయతి అధికారి గ్రామపంచాయతీల కార్యదర్శులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



**నడికూడ, నవం బర్ 29 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లా నడికుడ మండల ఎంపీడీవో రామ రా మ కృష్ణ శనివారం రోజున మండల పరిధిలోని కంఠాత్మకూర్ క్లస్టర్ గ్రామంలో నామినేషన్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు దామేర మండల ఎస్సై కొంక అశోక్, గ్రామపంచాయతీ కార్య దర్శి భార్గవి, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రణీత, గ్రామ కారోబార్రమేష్ పాల్గొన్నారు.



## అర్హత గల వారందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

● మంచిర్యాల డిసిపి భాస్కర్

**రామకృష్ణాపూర్, నవంబర్ 29(జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అర్హత గణపతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో ఎన్నికలు జరిగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తో కలిసి మంచిర్యాల డీసీపీ భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. పోలింగ్ జరిగే బూత్ లను తనిఖీ చేసి విద్యుత్ సరఫరా ప్రహరీ గోడలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏవివి జూనియర్ కళాశాలలో ఐక్యత ర్యాలీ

**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 29(జనంసాక్షి):** ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్దార్ ఏ 150 "ఐక్యత ర్యాలీ"లో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశ ప్రభుత్వ ఆదేశానుసారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మై భారత్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యత ర్యాలీ లో ఏవివి కళాశాల నుండి 30 మంది విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ కటౌట్ ను పట్టుకొని వినూత్నంగా అందర్నీ ఆకర్షించే విధంగా పాల్గొన్నారు వీరిని జి డబ్ల్యూ ఎం సి మేయర్ గుండు సుధారాణి, కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ , కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామ్ నర్సింహారెడ్డి , డాక్టర్ శ్రీధర్ సుమన్ డిఐఈఓ వరంగల్,ఎన్ వై కే డి డి అన్వేష్ ఇతర , ఇతర ప్రముఖులు ఏవివి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించడం జరిగినదని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు విజ్ఞాన్, సీనియర్ వాలంటీర్లు శివరాజ్, సాత్విక్, దేవిశ్రీప్రసాద్, సాయి హర్షిత్, సిద్దు ,దస్తగిరి, నవ్య శ్రీ ,మిన్ను, మన్మిత తదితరులు పాల్గొన్నారు.



# 'హరి 'నామస్మరణతో మార్మోగిన హేమాచల క్షేత్రం



● స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**మంగపేట, నవంబర్ 29 (జనంసాక్షి) :** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా హరి నామస్మరణతో మార్మోగింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనార్థమై వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆలయ అర్చకులు కారంపూడి పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాబిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో రెవెల్లి మహేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, లక్ష్మీనారాయణ, పుల్లయ్య లు పాల్గొన్నారు.

## ఆర్టిఐ రక్షక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్ట సురేష్ బాబు



**కాటారం, నవంబర్ 29,( జనం సాక్షి):** కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన సామాజికవేత్త కట్ట సురేష్ బాబును ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం రక్షక్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం పారదర్శక పాలనకు పునాది, చాలా చోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయని, ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తుందని అన్నారు. ప్రజలందరికీ సమాచార హక్కు చట్టం పై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరఫున రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలని, అధికార వ్యవస్థ పై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు. ఈ సందర్భంగా కట్ట సురేష్ బాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట ప్రజలకు బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో పారదర్శకత , అవినీతి, అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానాల ద్వారా అరికట్ట వచ్చిన అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిరూపించి దోషులను వెలుగులోకి తీవడమే కాకుండా రాజీలేని పోరాటం సాగిస్తామని సురేష్ బాబు స్పష్టం చేశారు. నా నియమాకానికి సహకరించిన ఆర్టిఐ రక్షక్ వ్యవస్థాపకులు సతీష్, సంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు సురేష్ బాబును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడిగా దుండి వీరన్న ఎన్నిక



**మరిపెడ నవంబర్ 29 (జనం సాక్షి) :** సిఐటియు జిల్లా మహాసభలు మరిపెడ మండల కేంద్రంలో కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో 28 29 న జరిగాయని ఈ మహాసభకు రాష్ట్ర కార్యదర్శి పాలడుగుభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడిగా దుండి వీరన్న ఎన్నిక చేసినట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుండి వీరన్న 20సంవత్సరం నుండి మహబూబాబాద్ జిల్లాలో వివిధ మండలాలలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ఒక మంచి కార్మిక నాయకుడిగా గుర్తింపును పొందారని వారన్నారు బిల్డింగ్ రంగం అమాలి అంగన్వాడి ఆశ ఇతర కార్మికుల కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాటాలు సమ్మెలు సాగించి సన్న పరిష్కరింతవరకు తమ వంతు బాధ్యతగా సిఐటియు నియమ నిబంధనలు పాటిస్తూ కార్మికుల ను ఐక్యం చేయడంలో పెద్దన్న పాత్ర పోషించాడని ఆరన్నారు కేంద్రంలో ఉన్న బిజెపి గవర్నమెంట్ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల్ని బుజ్జువ పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను అప్పనంగా దోచిపెట్టడం కోసం ఆలోచన చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు అందరూ సిఐటియుచేస్తున్న పోరాట బాటలోనిలబడి లేబర్ కోడ్లను తీసుకోవాలని వారు అన్నారు ఈ సందర్భంగా దుండి వీరన్న మాట్లాడుతూ నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి నాకు సహకరించిన నా కార్మిక వర్గానికి హృదయపూర్వక విప్లవ అభినందనలు తెలిపారు నాపై పెట్టిన ఈ బాధ్యతను తూచా తప్పకుండా నెరవేరుస్తూ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటానని వారన్నారు జిల్లాల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు హాజరయ్యారు



## ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియను కొనసాగించాలి

● ఆర్డీవో ఉమారాణి

**నల్లబెల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):** ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియను కొనసాగించాలని నర్సంపేట ఆర్డీవో ఉమా రాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ కొరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ కోసం ఏర్పాటుచేసిన 9 క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను తహసిల్దార్ ముక్కు కృష్ణ , ఎంపీడీవో శుభనివాస్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్లు

● బచ్చన్నపేట మండల ఎన్నికల అధికారి మమతా బాయ్

**బచ్చన్నపేట నవంబర్ 29 ( జనం సాక్షి):** స్థానిక సర్పంచి ఎలక్షన్లలో రెండవ వచ్చేనెల 14వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో భాగంగా బచ్చన్నపేట మండలంలోని 26 గ్రామ పంచాయతీల గాను ఐదు కష్టాలుగా విభజించడం జరిగిందని బచ్చన్నపేట మండల ఎన్నికల అధికారి మమతాబాయ్ తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మొదటి క్లస్టర్ గా పోచన్నపేట పరిధిలో పోచన్నపేట. నారాయణపురం. చిన్నరామచర్ల. నక్కవానిగూడెం. గోపాల్ నగర్. రెండవ క్లస్టర్ కొన్నే పరిధిలో కొన్నే . లింగంపల్లి. ఇటుకలపల్లి. రామచంద్రపురం. దబగుంటపల్లి మూడవ క్లస్టర్ పడమటి కేశపూర్ పరిధిలో పడమటి కేశవాపూర్ పడమటి కేశవాపూర్. నాగిరెడ్డిపల్లి. గంగాపూర్. మన్సాన్పల్లి. సాల్వాపూర్ నాల్గవ క్లస్టర్ బచ్చన్నపేట పరిధిలో బచ్చన్నపేట. ఆలిపూర్. కట్కూర్. వి ఎస్ ఆర్ నగర్. తమ్మడపల్లి ఐదవ క్లస్టర్ కొడవటూర్ పరిధిలో కొడవటూర్. కేసిరెడ్డిపల్లి. బోన కొల్లూరు. బండ నాగారం. లక్ష్మాపూర్. బసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సర్పంచి అభ్యర్థులు ఈనెల 30. డిసెంబరు ఒకటి రెండు తారీకులలో నామినేషన్ దాకాలు చేయాలని ఆమె తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

● డిఎస్పీ సంపత్ రావు



**చిట్యాల, నవంబర్ 29 ( జనం సాక్షి):** సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు తెలిపారు. శనివారం నామినేషన్ల గడువు ముగిస్తుండడంతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని ఆయన సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఈనెల 11న జరగబోయే మొదటి విడత సర్పంచ్ ఎన్నికలను ఏలాంటి గొడవలకు తావు లేకుండా, మంచి వాతావరణంలో సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. మండలంలో రౌడీ షీటర్లు ఎన్నికల్లో ఎలాంటి గొడవలు సృష్టించొద్దన్నారు. అలాంటి వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తూ వారిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాప్ ల యజమానులు ఎన్నికల దృష్ట్యా మద్యాన్ని విక్రయించవద్దన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.